RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

# అన్వేష నేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :11 సంచిక : 342 | బుధవారం 25 మార్చి 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



## బీజేపీ ఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డికి సీతక్క కౌంటర్

గత పదేళ్లుగా వికలాంగులు, వితంతువుల పెన్షన్లు పెంచలేదు కానీ.. పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారంటూ బీజేపీ నేతలపై తెలంగాణ పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క మండిపడ్డారు. మంగళవారం తెలం గాణ అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ శాసన సభా పక్ష నేత మహేశ్వర్ రెడ్డి విమర్శలు గుప్పించారు.

2



## డ్రగ్స్ కేసు: సిట్ విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి..

బీఆర్ఎస్ తాండూరు మాజీ ఎమ్మెల్యే పంజుగుల రోహిత్‌రెడ్డికి చెందిన మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో వెలుగుచూసిన డ్రగ్స్ పార్టీ వ్యవహారంపై శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ కేంద్రంగా సిట్ విచారణ ముమ్మరంగా సాగుతోంది. నిందితుల వాంగ్మూలాలు ఈ కేసును మరో మలుపు తిప్పాయి.

2

# ఈవీ వాహనాలపై 20 శాతం డిస్కౌంట్

- ఈవీ ఆటోలతోపాటు బస్సులు
- నగరాన్ని క్యూర్ చేయాలని ఈ కార్యక్రమం
- తెలంగాణలో ఈవీ వాహనాలకు సబ్సిడీ
- వాహన కాలుష్యాన్ని అరికట్టేందుకు ఈ నిర్ణయం
- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్ నగరంలో వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అం దుకోసం ఎలక్ట్రిక్ వాహనాలు (ఈవీ) తీసుకువస్తున్నట్లు తెలిపారు. రూ.1000 కోట్ల ఆదాయం నష్టమైనా ఈవీ వాహనాలు తీసుకొస్తున్నామని వివరించారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ విలేకర్లతో మాట్లాడుతూ.. కాలుష్యాన్ని నివారించాలనే ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చామన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో పని చేస్తున్న ఉద్యోగులకు ఈవీ వాహనాలపై 20 శాతం డిస్కౌంట్ ఇస్తున్నామని ప్రకటించారు.

వివరాలు 2లో..



## ఇరాన్ యుద్ధం.. రంగంలోకి సౌదీ అరేబియా, యూఏఈ..

ఇరాన్ విద్యుత్ కేంద్రాలపై దాడులను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వాయిదా వేయడంతో ప్రపంచ దేశాలకు కాస్త ఉపశమనం లభించింది. ఇలాం టి తరుణంలో ప్రముఖ 'వాల్‌స్ట్రీట్' జర్నల్ ప్రచురించిన ఓ కథనం సంచల నంగా మారింది. ఇరాన్‌తో అమెరికా సాగిస్తున్న యుద్ధంలో సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) పాల్గొనేందుకు సిద్ధమవుతున్నట్టు 'వాల్‌స్ట్రీట్' జర్నల్ పేర్కొంది. తమ వైమానిక స్థావరాల నుంచి ఇరాన్‌పై దాడులు చేయడానికి ఇప్పటివరకు అమెరికాకు అనుమతి ఇవ్వని సౌదీ అరేబియా.. తాజాగా మనసు మార్చుకున్నట్టు ఆ కథనం పేర్కొంది.

వార్త 2లో



## ఒకవైపు శాంతి చర్చలు.. మరోవైపు దాడులు.. ఇరాన్ నగరాలపై బాంబుల వర్షం..

ఇరాన్ విద్యుత్ కేంద్రాలపై దాడులను ఐదు రోజులు వాయిదా వేస్తున్నట్టు అమె రికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించ గానే అంతర్జాతీయంగా కాస్త ఉపశ మనం నెలకొంది. పలు దేశాల స్టాక్ మార్కెట్లు లాభాలు ఆర్జించాయి. చమురు ధరలు తగ్గాయి. యుద్ధం విష యంలో ట్రంప్ కాస్త వెనక్కి తగ్గినా ఇరా న్‌పై దాడులు మాత్రం ఆగడం లేదు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటన తర్వాత కూడా ఇరాన్ నగరాలపై దాడులు జరుగుతూనే ఉన్నాయి.

వార్త 2లో

## వెళ్తున్నానని తెలిసి.. అలా వచ్చి వెళ్లారు: జీవన్ రెడ్డి

తన పదేళ్ల ఒంటరి పోరును పార్టీ అధిష్ఠానం చిన్నచూపు చూసిందని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తనకు పీసీసీ చీఫ్ పదవి రాకున్నా.. పార్టీ అధికారంలోకి వచ్చినందుకు సంతోషపడ్డానన్నారు. మంగళవా రం జగిత్యాలలోని తన నివాసానికి పార్టీ అధిష్ఠానం పంపిన దూతలతో సమావేశమయ్యారు. ఈ సమావేశం అనంతరం టి. జీవన్ రెడ్డి మాట్లా డుతూ.. రాజకీయాల్లో తనది పూలబాట కాదని.. ముళ్ల బాట అని స్పష్టం చేశారు.



వార్త 2లో

## క్రైస్తవ మతంలోకి మారితే ఎస్సీ హోదా రద్దు: సుప్రీంకోర్టు సంచలన తీర్పు

మతం మారిన వారి ఎస్సీ హోదాకు సంబంధించి సుప్రీం కోర్టు తాజాగా కీలక తీర్పు వెలువరించింది. క్రిస్టియన్ మతంలోకి మారాక ఎస్సీ హోదా ఉండదని పేర్కొంది. హిందూ, సిక్కు, బౌద్ధ మతాలు కాకుండా ఇతర మతాల్లోకి మారితే ఎస్సీ (రాజ) హోదా వర్తించదని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ఎన్వీ అంజారియాలతో కూడిన ధర్మసనం ఈ మేరకు తీర్పు వెలువరించింది.




వార్త 2లో

## బిఆర్ఎస్ హయాంలో దివ్యాంగుల సంక్షేమానికి ఎంతో కృషి చేశాం: కెటిఆర్

హైదరాబాద్:

కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇక్కట్లు పడుతున్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తెలిపారు. దివ్యాంగులకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు. అసెంబ్లీ ముందు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ను దివ్యాంగులు కలిశారు. రేపు చేపట్టనున్న వికలాంగుల దీక్షకు రావాలని కెటిఆర్ ను కోరారు. ఈ సందర్భంగా కెటిఆర్ మీడియా తో మాట్లాడుతూ.. దివ్యాంగుల సైతం రోడ్లపైకి వచ్చి నిరసన తెలుపుతున్న పరిస్థితి వచ్చిందని, దివ్యాంగులకు రూ.6 వేల పెన్షన్ ఇస్తామని సిఎం రేవంత్ సర్కార్ మాట తప్పిందని కెటిఆర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక దివ్యాంగుల సంక్షేమం గంగలో కలిసిపోయిందని, నెల నెలా వచ్చే పెన్షన్ కూడా దివ్యాంగులకు సమయానికి అందడంలేదని మండిపడ్డారు. దివ్యాంగుల సంక్షేమానికి బిఆర్ఎస్ హయాంలో ఎంతో కృషి చేశామని తెలియజేశారు. శాసనసభలో దివ్యాంగుల సమస్యలపై ప్రస్తావిస్తామని, దివ్యాంగుల పక్షాన బిఆర్ఎస్ పోరాడుతుందని, ఈ అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామిలను నెరవేర్చే వరకు పోరాడుతామని అన్నారు.



## హైదరాబాద్‌లో పలు పెట్రోల్ బంక్‌లలో నో స్టాక్ బోర్డులు

హైదరాబాద్:

తెలంగాణ వ్యాప్తంగా పెట్రోల్ బంక్‌ల ముందు ఆటోలు క్యూ కట్టాయి. పెట్రోల్, డీజిల్ కొరత దృష్ట్యా పెట్రోల్ బంక్‌లకు వాహనదారులు పోటెత్తారు. అత్తాపూర్, మల్లాపూర్, అంబర్ పేట్, నాగోల్, ఉప్పల్, బోడుప్పల్, ఘట్ కేసర్, జిహెచ్ఎంసి పరిధిలో చాలా ప్రాంతాల్లో పెట్రోల్ బంక్‌ల దగ్గర ఆటోలు భారీగా క్యూ కట్టాయి. పలు పెట్రోల్ బంక్‌లలో నో స్టాక్ బోర్డులు దర్శనమివ్వడంతో వాహనదారులు ఇబ్బందిపడుతున్నారు.



# ఈవీ వాహనాలపై 20 శాతం డిస్కౌంట్

## ఈవీ ఆటోలతోపాటు బస్సులు నగరాన్ని క్యూర్ చేయాలని ఈ కార్యక్రమం తెలంగాణలో ఈవీ వాహనాలకు సబ్సిడీ వాహన కాలుష్యాన్ని అరికట్టేందుకు ఈ నిర్ణయం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి



హైదరాబాద్ నగరంలో వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అందుకోసం ఎలక్ట్రిక్ వాహనాలు (ఈవీ) తీసుకువస్తున్నట్లు తెలిపారు. రూ.1000 కోట్ల ఆదాయం నష్టమైనా ఈవీ వాహనాలు తీసుకొస్తున్నామని వివరించారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ విలేకర్లతో మాట్లాడుతూ.. కాలుష్యాన్ని నివారించాలనే ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చామన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో పని చేస్తున్న ఉద్యోగులకు ఈవీ వాహనాలపై 20 శాతం డిస్కౌంట్ ఇస్తున్నామని ప్రకటించారు. తెలంగాణ కాలుష్య రహిత రాష్ట్రంగా ఉండాలని ప్రయత్నిస్తున్నామని.. అందుకోసం ఈ ప్రయత్నం తీసుకువచ్చామని మంత్రి పొన్నం తెలిపారు. ఈవీ ఆటోలతోపాటు బస్సులను సైతం తీసుకుని వస్తున్నామన్నారు. నగరాన్ని క్యూర్ చేయాలని ఈ కార్యక్రమం చేపట్టామని వివరించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో ఈవీ వాహనాలకు సబ్సిడీ ఇస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. దేశంలోని వివిధ ప్రధాన నగరాలు.. తీవ్ర కాలుష్యంలో చిక్కుకున్న సంగతి తెలిసిందే. వాహనాల నుంచి వెలువడే కాలుష్యం వల్లే ఈ విధంగా తయారవుతున్నాయని ఇప్పటికే పలు అధ్యాయనాల ద్వారా వెల్లడైంది. ఈ నేపథ్యంలో వాహన కాలుష్యాన్ని అరికట్టేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ ఈ నిర్ణయం తీసుకుంది.

# బీజేపీ ఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డికి సీతక్క కౌంటర్

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

గత పదేళ్లుగా వికలాంగులు, వితంతువుల పెన్షన్లు పెంచలేదు కానీ.. పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారంటూ బీజేపీ నేతలపై తెలంగాణ పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క మండిపడ్డారు. మంగళవారం తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ శాసన సభా పక్ష నేత మహేశ్వర్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ఈ నేపథ్యంలో మహేశ్వర్ రెడ్డికి సీతక్క కౌంటర్ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. కేంద్రం ఏ రకంగా మద్దతు ఇవ్వకున్నా ప్రజాసంక్షేమం కోసం తమ ప్రభుత్వం అధికంగా నిధులు వెచ్చిస్తుందన్నారు. రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్నా.. కేంద్రం నుంచి రాష్ట్రానికి నిధులు తెచ్చే బాధ్యత మీకు లేదా? అంటూ వారిని సూటిగా ప్రశ్నించారు. వ్యవసాయంపై కేంద్రం నల్ల చట్టాలు తీసుకు వస్తే.. దీనిపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పోరాటం చేశారన్నారు. దాంతో కేంద్రం వెనక్కి తగ్గిందని సీతక్క గుర్తు చేశారు. దేశంలో బడా పారిశ్రామికవేత్తలకు చెందిన రూ.16 లక్షల కోట్లను రుణమాఫీ చేశారు కానీ రైతు రుణమాఫీ మాత్రం చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్త రేషన్ కార్డు ఒక్కటి కూడా ఇవ్వలేదన్నారు. వడ్డీ లేని రుణాల మీద తప్పుడు ఆరోపణలు చేస్తున్నారంటూ బీజేపీ నేతల వైఖరిని ఈ సందర్భంగా ఎండగట్టారు. బ్యాంకింగ్ రుణాల కింద రూ.58 వేల కోట్ల మంజూరు చేశామని సీతక్క గుర్తు చేశారు. అలాగే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నామన్నారు. ఉచిత విద్యుత్, సన్న వడ్లతోపాటు రూ. నాలుగున్నర లక్షల కోట్లతో ఇందిరమ్మ ఇండ్లు కడుతున్నామని తెలిపారు. మీ ఊకదంపుడు ఉపన్యాసాలతో ప్రజలకు పని లేదన్నారు. రైతులకు ప్రతి నెల పెన్షన్స్ ఇస్తామని బీజేపీ హామీ ఇచ్చిందన్నారు. అదే విధంగా విదేశాల్లోని నల్లధనాన్ని తెచ్చి ప్రతి ఒక్కరి ఖాతాలో రూ. 15 లక్షలు వేస్తామని ప్రకటించారని చెప్పారు. రూ. 50కే లీటర్ పెట్రోల్ ఇస్తామన్నారని సీతక్క గుర్తు చేశారు. కానీ పెట్రోల్ ధరలు ఇష్టారాజ్యంగా పెంచారంటూ కేంద్రంపై నిప్పులు చెరిగారు. విభజన హామీలు నెరవేర్చకుండా వట్టిగా ప్రసంగిస్తే ఏం ఉపయోగం అంటూ బీజేపీ నేతలకు ఈ సందర్భంగా సీతక్క చురకలంటించారు. తెలంగాణ ప్రజలు చెల్లించే పన్నులు కావాలి కానీ.. ఆ రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు మాత్రం పట్టవా అంటూ బీజేపీ నేతలను ఈ సందర్భంగా నిలదీశారు. గత ప్రభుత్వ తీరు వల్ల ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. ఇచ్చిన హామీలను తమ ప్రభుత్వం అమలు చేస్తుందని సీతక్క స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆర్థిక చేయూతతో నాలుగు లక్షల 70 వేల మంది మహిళలు వ్యాపారాలు చేసుకుంటున్నారని వివరించారు. కోటి మంది మహిళలు కోటీశ్వరులను చేస్తామని సంకల్పంతో తాము పని చేస్తున్నామన్నారు. ఈ ప్రభుత్వాన్ని ఎగతాళి చేయడం మీకే చెల్లిందంటూ బీజేపీ శాసన సభ పక్ష నేత మహేశ్వరరెడ్డి తీరును ఈ సందర్భంగా మంత్రి సీతక్క ఎండగట్టారు.

# మొయినాబాద్ డ్రగ్స్ కేసు: సిట్ విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి..

హైదరాబాద్ , అన్వేషనేత్రం ప్రతినిధి

బీఆర్ఎస్ తాండూరు మాజీ ఎమ్మెల్యే పంజుగుల రోహిత్‌రెడ్డికి చెందిన మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో వెలుగుచూసిన డ్రగ్స్ పార్టీ వ్యవహారంపై శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ కేంద్రంగా సిట్ విచారణ ముమ్మరంగా సాగుతోంది. నిందితుల వాంగ్మూలాలు ఈ కేసును మరో మలుపు తిప్పాయి. ముగ్గురు నిందితులను విడివిడిగా విచారిస్తున్న సిట్ బృందం పలు సంచలన విషయాలను రాబట్టింది. ప్రధాన నిందితుడు రోహిత్ రెడ్డి గత ఏడాది కాలంగా క్రమం తప్పకుండా డ్రగ్స్ తీసుకుంటున్నట్లు సిట్ అధికారులు గుర్తించారు.

### తప్పుదోవ పట్టించిన కౌశిక్ రవి..

ఈ కేసులో డ్రగ్స్ సరఫరా చేసిన అభిషేక్ సింగ్ అత్యంత కీలకంగా మారాడు. రోహిత్ రెడ్డి ఆదేశాల మేరకు అతని డ్రైవర్ సిలివేరి శరత్, అవుటర్ రింగ్ రోడ్ వద్ద అభిషేక్ నుంచి డ్రగ్స్ సేకరించినట్లు సిట్ విచారణలో తేలింది. నిందితుల్లో ఒకరైన కౌశిక్ రవి, డ్రగ్స్ సిమ్లా నుంచి తెచ్చినట్లు పోలీసులకు చెప్పి దర్యాప్తును పక్కదారి పట్టించే ప్రయత్నం చేశాడు. అయితే, సిట్ తనదైన శైలిలో విచారించడంతో అసలు విషయం బయటపడింది.

### మిస్టరీగా మారిన పెడ్లర్ అభిషేక్ సింగ్ పరారీ

డ్రగ్స్ పార్టీ వ్యవహారం బయటకు రాగానే పెడ్లర్ అభిషేక్ సింగ్ అదృశ్యమయ్యాడు. ఈ నెల 16 నుంచి తన కుమారుడు కనిపించడం లేదని అభిషేక్ తండ్రి రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం అభిషేక్ పరారీలో ఉన్నాడని, అతనిని పట్టుకుంటే ఈ డ్రగ్స్ నెట్‌వర్క్‌లో ఉన్న మరికొంతమంది ప్రముఖుల పేర్లు బయటపడే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు.

### సిట్ తదుపరి చర్యలు

నిందితులను ఘటనా స్థలానికి తీసుకెళ్లి సీన్ రీ-కన్స్ట్రక్షన్ చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. నిందితుల మొబైల్ ఫోన్లలోని కాల్ డేటా, వాట్సాప్ చాట్‌లను ఫోరెన్సిక్ విశ్లేషణకు పంపారు. రోహిత్ రెడ్డి రక్త నమూనాలను సేకరించి, డ్రగ్స్ తీసుకున్న సమయాన్ని, రకాన్ని శాస్త్రీయంగా నిర్ధారించనున్నారు. ఈ కేసులో సెలబ్రిటీలు లేదా రాజకీయ ప్రముఖుల ప్రమేయం ఉందా అనే కోణంలో కూడా సిట్ ఆరా తీస్తోంది. అభిషేక్ సింగ్ దొరికితే ఈ కేసులో మరిన్ని అరెస్టులు జరిగే అవకాశం ఉంది.

# ఇరాన్ యుద్ధం.. రంగంలోకి సౌదీ అరేబియా, యూఏఈ..

అన్వేషనేత్రం ప్రతినిధి

ఇరాన్ విద్యుత్ కేంద్రాలపై దాడులను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వాయిదా వేయడంతో ప్రపంచ దేశాలకు కాస్త ఉపశమనం లభించింది. ఇలాం టి తరుణంలో ప్రముఖ 'వాల్‌స్ట్రీట్' జర్నల్ ప్రచురించిన ఓ కథనం సంచల నంగా మారింది. ఇరాన్‌తో అమెరికా సాగిస్తున్న యుద్ధంలో సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) పాల్గొనేందుకు సిద్ధమవుతున్నట్టు 'వాల్‌స్ట్రీట్' జర్నల్ పేర్కొంది. తమ వైమానిక స్థావరాల నుంచి ఇరాన్‌పై దాడులు చేయడానికి ఇప్పటివరకు అమెరికాకు అనుమతి ఇవ్వని సౌదీ అరేబియా.. తాజాగా మనసు మార్చుకున్నట్టు ఆ కథనం పేర్కొంది. తమ వైమానిక స్థావరాల నుంచి ఇరాన్‌పై దాడులు చేసేందుకు అగ్రరాజ్యానికి సౌదీ అరేబియా అనుమతినిచ్చిందట. మరోవైపు, తమ దేశంలోని ఇరాన్‌కు చెందిన ఓ హాస్పిటల్‌ను, క్లబ్‌ను యూఏఈ మూసేసింది. ఈ పరిణామాలు చూస్తుంటే అమెరికాకు సౌదీ అరేబియా, యూఏఈ ప్రత్యక్షంగా సహకరించేందుకు ముం దుకు వస్తున్నట్టు అర్థమవుతోందని 'వాల్‌స్ట్రీట్' పేర్కొంది. పశ్చిమాసియాలో సుదీర్ఘంగా జరుగుతున్న యుద్ధం వల్ల తమ ఆర్థిక వ్యవస్థలు భారీగా నష్టపోతు న్నాయని గల్ఫ్ దేశాలు ఆందోళన చెందుతున్నాయి. చమురు సరఫరాలో కీలకమైన హోర్ముజ్ జలసంధిని ఇరాన్ నియంత్రించడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికాకు మద్దతు ఇచ్చి హోర్ముజ్ జలసంధిపై ఆటంకాలు త్వరగా తొలిగిపోయేలా చేయాలని భావిస్తున్నాయట. అయితే ఈ వార్తలపై అమెరికా నుంచి ఇప్పటివరకు స్పందన లేదు.

# వెళ్తున్నానని తెలిసి.. అలా వచ్చి వెళ్లారు: జీవన్ రెడ్డి

జగిత్యాల, అన్వేషనేత్రం ప్రతినిధి

తన పదేళ్ల ఒంటరి పోరును పార్టీ అధిష్ఠానం చిన్నచూపు చూసిందని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తనకు పీసీసీ చీఫ్ పదవి రాకున్నా.. పార్టీ అధికారంలోకి వచ్చినందుకు సంతోషపడ్డానన్నారు. మంగళవా రం జగిత్యాలలోని తన నివాసానికి పార్టీ అధిష్ఠానం పంపిన దూతలతో సమావేశమయ్యారు. ఈ సమావేశం అనంతరం టి. జీవన్ రెడ్డి మాట్లా డుతూ.. రాజకీయాల్లో తనది పూలబాట కాదని.. ముళ్ల బాట అని స్పష్టం చేశారు. పీసీసీ చీఫ్ కాబట్టి రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రి, సీఎల్పీ లీడర్ కాబట్టి భట్టి విక్రమార్కకు డిప్యూటీ సీఎం పదవి ఇచ్చారన్నారు. కానీ తాను శాసన మండలిలో నేతను అని ఈ సందర్భంగా జీవన్ రెడ్డి గుర్తు చేశారు. మరి తనకెం దుకు అన్యాయం చేశారంటూ కాంగ్రెస్ అధిష్ఠానం పెద్దలను ఈ సందర్భంగా జీవన్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. పార్టీ ఫిరాయింపుల్లో మనకు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆదర్శం కాదు కదా? అంటూ కాంగ్రెస్ నేతలకు ఆయన చరకలంటించారు. పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆలోచనలు ఏమిటి? మనం చేస్తున్నదేమిటంటూ రాష్ట్రంలోని పార్టీ నేతలను ఈ సందర్భంగా ఆయన సూటిగా నిలదీశారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కె.సి.వేణుగోపాల్ వంటి నేతలు ఇచ్చిన హామీ అమలు కాకపోతే పార్టీ ఎందుకంటూ జీవన్ రెడ్డి ఈ సందర్భంగా కొంత అసహనం వ్యక్తం చేశారు. అధిష్ఠానం తనను బుజ్జగించలేదని చెప్పారు. తాను పార్టీ వీడి వెళ్తున్నానని తెలిసి.. అలా వచ్చి వెళ్లారంటూ కాంగ్రెస్ ప్రతినిధుల రాకపై జీవన్ రెడ్డి స్పందించారు.

# క్రైస్తవ మతంలోకి మారితే ఎస్సీ హోదా రద్దు: సుప్రీంకోర్టు సంచలన తీర్పు

న్యూఢిల్లీ: (అన్వేషనేత్రం ప్రతినిధి

మతం మారిన వారి ఎస్సీ హోదాకు సంబంధించి సుప్రీం కోర్టు తాజాగా కీలక తీర్పు వెలువరించింది. క్రిస్టియన్ మతంలోకి మారాక ఎస్సీ హోదా ఉండదని పేర్కొంది. హిందూ, సిక్కు, బౌద్ధ మతాలు కాకుండా ఇతర మతాల్లోకి మారితే ఎస్సీ (రాజ) హోదా వర్తించదని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ఎన్వీ అంజారియాలతో కూడిన ధర్మసనం ఈ మేరకు తీర్పు వెలువరించింది. ఈ వ్యవహారంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును సర్వోన్నత న్యాయస్థానం సమర్థించింది. గుంటూరు జిల్లా పిట్టలవానిపాలెంలో పాస్టర్‌గా పనిచేస్తున్న వ్యక్తిపై దాడికి సంబంధించి ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద నమోదైన కేసులో సుప్రీం కోర్టు ఈ తీర్పు వెలువరించింది. ఫిర్యాదుదారుడు దశాబ్ద కాలంగా పాస్టర్‌గా ఉంటున్నారని, ఘటన జరిగిన సమయంలోనూ ప్రార్థనలు చేస్తున్నారని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. క్రైస్తవ మతంలో కుల వ్యవస్థకు తావులేదని, కాబట్టి అట్రాసిటీ చట్టం కింద ఫిర్యాదు చేసే హక్కు ఉండదని పేర్కొంది. ఫిర్యాదుదారుడికి తహశీల్దార్ ఇచ్చిన కుల ధ్రువీకరణ పత్రం ఉన్నప్పటికీ, మత మార్పిడి తర్వాత ఆ రక్షణ పొందేందుకు అర్హత ఉండదని సర్వోన్నత న్యాయస్థానం వెల్లడించింది. క్రైస్తవ మతంలోకి మారి, ఆ ఆచారాలను పాటిస్తున్న వ్యక్తి షెడ్యూల్డ్ కుల సభ్యుడిగా కొనసాగలేరని స్పష్టం చేసింది. రాజ్యాంగం (షెడ్యూల్డ్ కులాలు) ఆర్డర్, 1950 ఈ విషయాన్ని స్పష్టం చేస్తోందని సుప్రీం కోర్టు ధర్మాసనం పేర్కొంది. క్రైస్తవ మతంలోకి మారిన వ్యక్తికి ఎస్సీ, ఎస్టీ (అట్రాసిటీ నిరోధక) చట్టం కింద రక్షణ లభించదని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.

# ఒకవైపు శాంతి చర్చలు.. మరోవైపు దాడులు..

### ఇరాన్ నగరాలపై బాంబుల వర్షం..

ఇరాన్ విద్యుత్ కేంద్రాలపై దాడులను ఐదు రోజులు వాయిదా వేస్తున్నట్టు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించగానే అంతర్జాతీయంగా కాస్త ఉపశమనం నెలకొంది. పలు దేశాల స్టాక్ మార్కెట్లు లాభాలు ఆర్జించాయి. చమురు ధరలు తగ్గాయి. యుద్ధం విషయంలో ట్రంప్ కాస్త వెనక్కి తగ్గినా ఇరాన్‌పై దాడులు మాత్రం ఆగడం లేదు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటన తర్వాత కూడా ఇరాన్ నగరాలపై దాడులు జరుగుతూనే ఉన్నాయి. మంగళవారం రాత్రి ఇరాన్‌లోని పలు నగరాలపై అమెరికా-ఇజ్రాయెల్ దాడులు కొనసాగాయి. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో మంగళవారం రాత్రి భారీ పేలుళ్లు సంభవించాయి. తబ్రిజ్, ఇస్ఫహాన్, కరాజ్ నగరాలను లక్ష్యంగా చేసుకుని ఈ దాడులు జరిగాయి. ఇస్ఫహాన్‌లోని గ్యాస్ వ్యవస్థ, ఖొర్రమ్‌షహర్‌లోని పవర్ ప్లాంట్‌లను క్షిపణులు, డ్రోన్లు తాకాయి. ఈ దాడులను ఇజ్రాయెల్ చేసి ఉంటుందని ఇరాన్ భావిస్తోంది. ఈ దాడులపై అమెరికా, ఇజ్రాయెల్ ఇప్పటివరకు స్పష్టతనివ్వలేదు. మరోవైపు ఇజ్రాయెల్‌పై 78వ విడత దాడులను ప్రారంభించినట్టు ఐఆర్‌జీసీ తాజాగా ప్రకటించింది . ఇజ్రాయెలోని టెల్ అవివ్, డిమోనా, ఇలాట్‌తో పాటు పశ్చిమాసియాలోని అమెరికా స్థావరాలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తున్నట్టు తెలిపింది. ఈ దాడుల్లో ఇజ్రాయెల్‌కు చెందిన పలు ప్రాంతాలు ధ్వంసమైనట్టు పేర్కొంది. మంగళవారం ఉదయం నుంచి పలు ఇజ్రాయెల్ నగరాల్లో సైరన్ల మోత మోగుతోంది.

# ఉప్పల్ స్టేడియానికి కొత్త కళ... రూ.10 కోట్లతో అభివృద్ధి చేసిన సన్ గ్రూప్

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

హైదరాబాద్‌లోని ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం సరికొత్త హంగులను సంతరించుకుంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ యాజమాన్య సంస్థ అయిన సన్ గ్రూప్, స్టేడియం ఆధునికీకరణ పనులను భారీ ఎత్తున చేపట్టింది. ఈ పనుల కోసం రూ.10 కోట్లకు పైగా వ్యయం చేసినట్టు సన్ రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ తెలిపింది. ఈ ఆధునికీకరణలో భాగంగా స్టేడియంలోని ప్రేక్షకులు, సిబ్బందికి మెరుగైన సౌకర్యాలు కల్పించడంపై దృష్టి సారించారు. స్టేడియం వ్యాప్తంగా ఉన్న 46 టాయిలెట్లను, ఒక లాంజ్‌తో సహా 42 బాక్సులను పూర్తిగా పునరుద్ధరించారు. దీంతో పాటు, కొత్తగా రెండు ఎలివేటర్లను (లిఫ్టులు), 43 ఎయిర్ కండిషనర్లను (ఏసీలు) ఏర్పాటు చేశారు. ఈ మార్పులతో స్టేడియం సదుపాయాలు కొత్తరూపు సంతరించుకున్నాయి. స్టేడియంలో చేపట్టిన ఈ అభివృద్ధి పనుల వివరాలను సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ తమ అధికారిక సోషల్ మీడియా ఖాతాల ద్వారా వెల్లడించింది. రాబోయే క్రికెట్ మ్యాచ్‌లకు హాజరయ్యే అభిమానులకు ఈ కొత్త సౌకర్యాలు మెరుగైన అనుభూతిని అందించనున్నాయి.

# కేటీఆర్, రాజగోపాల్ రెడ్డి, పాయల్ శంకర్..

### ఒకే టేబుల్‌పై భోజనం, రెండు గంటలకు పైగా సమాలోచనలు

తెలంగాణ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ ఎమ్మెల్యేలు కలిసి భోజనం చేశారు. ఆ తర్వాత ముగ్గురు సరదాగా మాట్లాడుకున్నారు. మంగళవారం అసెంబ్లీలోని మెంబర్స్ లాంజ్‌లో ఈ ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి, బీజేపీ శాసనసభ్యుడు పాయల్ శంకర్ ఒకే టేబుల్‌పై భోజనం చేశారు. ఆ తర్వాత అక్కడే చాలాసేపు వారు మాట్లాడుకున్నారు. రెండు గంటలకు పైగా వారి మధ్య సంభాషణలు జరగడం గమనార్హం. మూడు పార్టీలకు చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలు కలిసి సుదీర్ఘంగా మాట్లాడుకోవడం ఆసక్తిగా మారింది.

# అమరావతిలో అగ్నిప్రమాదాల వెనుక కుట్ర?

### రాయపూడి ఘటనపై సీఎం చంద్రబాబు హైలెవల్ రివ్యూ!


పనులు వేగవంతం అవుతున్న తరుణంలో, వరుసగా జరుగుతున్న అగ్నిప్రమాదాలు ప్రభుత్వానికి సవాల్‌గా మారాయి. నిన్న రాత్రి రాయపూడిలోని హెచ్‌వోడీ టవర్ల నిర్మాణ ప్రాంతంలో మేఘా సంస్థకు చెందిన భారీ ప్లాస్టిక్ పైపులు అగ్నికి ఆహుతయ్యాయి. ఈ ఘటనపై ఈరోజు సచివాలయంలో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి చంద్రబాబు... ఇది కేవలం ప్రమాదమా లేక ఎవరైనా కావాలని చేస్తున్న కుట్రనా అనే కోణంలో సమగ్ర విచారణ జరపాలని ఆదేశించారు.

సీఎం చంద్రబాబు వ్యక్తం చేసిన ప్రధాన సందేహాలు:

రాజధాని ప్రాంతంలో గత కొద్ది రోజులుగా మూడు సార్లు ఇలాంటి ప్రమాదాలు జరగడం యాదృచ్ఛికం కాదని సీఎం అభిప్రాయపడ్డారు. వివిధ కాంట్రాక్టు సంస్థలకు చెందిన కోట్లాది రూపాయల విలువైన నిర్మాణ సామగ్రి కాలిపోవడం వెనుక ఏదైనా లోతైన కుట్ర ఉందేమో తేల్చాలని చెప్పారు. వెలగపూడి సీడ్ యాక్సిస్ రోడ్ వద్ద కూడా గతంలో ఇలాగే పైపులు అగ్నికి ఆహుతయ్యాయని, ఇప్పటి వరకు ఇలాంటి ఘటనలు మూడు జరిగాయని, ఇది ఉద్దేశపూర్వక చర్యగా కనిపిస్తోందని అధికారులు ప్రాథమిక సమాచారం అందించారు. ఈ రోజు సాయంత్రం సీఆర్డీఏ అధికారులు, రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా భేటీ కానున్నారు. రాజధాని ప్రాంతంలో సెక్యూరిటీని మరింత కట్టుదిట్టం చేసేలా ఈ భేటీలో కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.

రాయపూడిలో అసలేం జరిగింది?

అఖిల భారత సర్వీస్ అధికారుల ([illegible]) కోసం నిర్మిస్తున్న నివాస సముదాయాల సమీపంలో నిల్వ ఉంచిన భారీ పైపులు ఒక్కసారిగా తగులబడ్డాయి. ఆకాశాన్ని అంటేలా ఎగిసిపడిన మంటలను చూసి స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ఫైర్ ఇంజన్లు రంగంలోకి దిగి మంటలను అదుపు చేసినప్పటికీ, అప్పటికే భారీగా ఆస్తి నష్టం వాటిల్లింది.




# ప్రభుత్వ విప్ గా ప్రతిపక్షాలకు ముచ్చెమటలు పట్టించిన నకిరేకల్ ముద్దుబిడ్డ వేముల వీరేశం అన్న...,

నీళ్లు –నిధులు– నియామకాలు ప్రధాన ఎజెండలుగా తెలంగాణ ప్రజలు మూకుమ్మడిగా సాధించుకున్న తెలంగాణను, దొరల తెలంగాణగా, దోపిడీ తెలంగాణగా, గడీల పాలనగా, నయా నైజాం పాలనగా మార్చి, ప్రజాస్వామ్యాన్ని పాతర వేస్తున్న సందర్భంలో......., ప్రజలు తిరుగుబాటు చేసి ప్రజాస్వామ్యబద్ధంగా కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి.., రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాస్వామ్య విలువలు కాపాడుతూ... ప్రజా పాలనకు పట్టంకట్టడం జరిగింది. రెండున్నర సంవత్సరాలలోనే తెలంగాణ ప్రజలు కోరుకున్నటువంటి, తెలంగాణ రైతాంగం ఆశ పడుతున్నటువంటి, నీళ్లను ధర్మారెడ్డి పెల్లి, పిలాయిపల్లి కాలువ ద్వారా ఆలేరు, భువనగిరి,నకరేకల్,తుంగతుర్తి నియోజకవర్గ రైతులకు సుమారుగా 50వేల హెక్టార్లకు నిరందించుటకు "వేముల వీరేశం" అన్న కృషి చేయడం జరిగింది. అదేవిధంగా విద్యారంగంలో దీ=ూ పాలనలో ఒకనాడు ప్రపంచంలోనే నాలుగో స్థానంలో ఉన్నటువంటి తెలంగాణ ఉద్యమానికి పురుడు పోసుకుని తెలంగాణ రాష్ట్రాన్ని సాధించినటువంటి...., "ఉస్మానియా యూనివర్సిటీని" నిర్వీర్యం చేస్తూ... తన వర్గాలకు ప్రైవేట్ యూనివర్సిటీలను (మల్లారెడ్డి, అనురాగ్ యూనివర్సిటీ )మంజూరు చేయడం జరిగింది. దానివల్ల బడుగు బలహీన వర్గాల,పేద వర్గాలకు దీ=ూ ప్రభుత్వం అన్యాయం చేసిందని గుర్తు చేస్తూ... ప్రజా పాలన వచ్చిన తర్వాత "ఉస్మానియా యూనివర్సిటీ" బలోపేతం చేస్తూ ఉన్నత విద్యను పేద విద్యార్థులకు అందిస్తున్నామని వేముల వీరేశం అన్నగారు అద్భుతంగా అసెంబ్లీలో వివరించడం జరిగింది. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ మొత్తం గజ్వేల్, సిద్దిపేట,సిరిసిల్ల నియోజకవర్గాలకే కేటాయిస్తూ... ముఖ్యంగా దక్షిణ తెలంగాణను ఎడారిగా మార్చిన కల్వకుంట్ల పాలనను గుర్తు చేస్తూ దక్షిణ తెలంగాణను ప్రజా పాలనలో ఏ విధంగా అభివృద్ధి చేస్తున్నాము అనే విషయాన్ని విపులంగా అసెంబ్లీలో వివరించడం జరిగింది. వేముల వీరేశం అన్నగారు "ప్రభుత్వ విప్" గా బాధ్యతలు స్వీకరించిన వెంటనే, హరీష్ రావు, కేటీఆర్ ఇంకా ఇతర దీ=ూ పార్టీకి చెందిన ప్రతిపక్ష నాయకులను, వారు ప్రవర్తిస్తున్న తీరును, వారిపాలనను ఎండగడుతూ అద్భుతంగా ప్రసంగించడం జరిగింది. వారికి యావత్ తెలంగాణ రైతాంగం తరపున, నిరుద్యోగుల తరఫున, ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు. ముఖ్యంగా నకిరేకల్ నియోజకవర్గ ప్రజలు వారికి కొండంత అండగా ఉంటూ వారు ఇంకా ఉన్నత స్థానానికి చేరుకోవడానికి పూర్తిగా సహకరిస్తామని, వారికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేయడం జరిగింది.

మీ సోదరి.......,
శ్రీమతి గాదే గీత, అడ్వకేట్,ఽకాంగ్రెస్ నాయకురాలు.





గత పది సంవత్సరాల లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కంటికి కానరాలే,
నేడు ప్రజాప్రభుత్వంలో 2 సంవత్సరాల లో ఇందిరమ్మ ఇండ్లు, కంటికి కనిపించేలా మన ముందు ఉన్నవి, ఇది కదా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సంకల్పం కాంగ్రెస్ పార్టీ విధి విధానం..

జై ప్రజా పాలన, జై కాంగ్రెస్
, జై రేవంతన్న, జై వేరేశమన్న

# "దక్షిణ తెలంగాణను ఎడారిగా మార్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వంది .

మా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉమ్మడి నల్లగొండ ప్రాజెక్ట్‌లైన డిండి పనులు వేగవంతం అవుతున్నాయి. బ్రహ్మణవెల్లంల ప్రాజెక్టు ద్వారా కొన్ని చెరువులు నింపుతున్నాం. పిల్లాయిపల్లి, ధర్మరెడ్డి కాలువ పనులు కూడా వేగవంతంగా జరుగుతున్నాయి.మా ప్రభుత్వం సంక్షేమ ప్రభుత్వం, రైతు ప్రభుత్వం, విద్య, వైద్య రంగాలకు అన్ని విధాలుగా ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు














RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్: గోర్ల రమేష్ తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# ఏకపక్ష తొలగింపులు!




బీహార్‌లో వివాదాస్పదమైన ఓటరు జాబితా ప్రత్యేక సవరణ(సర్)ను పూర్తి చేసిన ఎన్నికల సంఘం 47 లక్షల మందిని తొలగించి తుది ఓటరు జాబితాను ప్రకటించడం దారుణం. ఆరు శాతం ఓటర్లను తొలగించడం అసాధారణమే! అది కూడా సర్‌కు వ్యతిరేకంగా ఇండియా బ్లాక్ పార్టీల నాయకత్వంలో ప్రజా నిరసనలు, సుప్రీంకోర్టులో కేసు నడిచి ఎన్నికల సంఘానికి ధర్మాసనం కొన్నిసార్లు మొట్టికాయలు వేసిన తరువాత కూడా ఈ స్థాయిలో తొలగింపులంటే ప్రజాగ్రహం, కోర్టు చీవాట్లు లేకపోతే ఇసి ఇంకెన్ని లక్షల మంది ఓటర్లను తొలగించేదో కదా! సర్ ప్రక్రియకు ముందు బీహార్‌లో 7.89 కోట్ల మంది ఓటర్లు ఉంటే, అందులో 65.63 లక్షల మంది ఓటర్లను తొలగించి 7.24 కోట్లతో ముసాయిదా ప్రకటించింది. వీరిలో మరణించిన, నకిలీ పత్రాలు సమర్పించిన వారిని, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన ఓటర్ల చిరునామాలను నవీకరించినట్టు ఇసి తెలిపింది. సర్ ప్రక్రియలో కొత్త ఓటర్ల పేర్లను కూడా జాబితాలో చేర్చినట్టు పేర్కొంది. కానీ ఈ వాదన సత్యదూరం. ఎందుకంటే ముసాయిదా కన్నా 17.87 లక్షల మంది ఓటర్లు పెరిగినా వీరిలో 16.56 లక్షలకు పైగా యువత కొత్తగా ఓటర్ రిజిస్ట్రేషన్ కోసం ఫారం-6ను సమర్పించినవారే. పెరిగినదాంట్లో 93 శాతం మంది యువ ఓటర్లు. కనుక తొలి ముసాయిదాలో తొలగించిన 65.63 లక్షల ఓటర్లలో నవీకరించినా లేక సుప్రీం చెప్పాక అంగీకరించిన ఆధారాలతో చేర్చినవి అనుకున్నా అవి కేవలం ఒక లక్షకు అటు ఇటు మాత్రమే వుంటాయి. ఇదీ ఇసి నిర్వాకం.

సర్ పేరిట ప్రజల హక్కులను హరించొద్దని, ఓటర్ల జాబితాను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నవీకరించాలని ఇసిని కోరుతూ కేరళ అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానించడం స్వాగతించదగినది. ముఖ్యమంత్రి పినరయి విజయన్ సోమవారం ప్రవేశపెట్టిన తీర్మానానికి పాలక ఎల్‌డిఎఫ్, ప్రతిపక్ష యుడిఎఫ్ ఏకగ్రీవంగా ఆమోదం తెలపడం హర్షణీయం. సర్ చేపడుతున్న సమయం, 2002 జాబితాను ఆధారంగా వినియోగించాలనే నిర్ణయం, ఓటర్ల కోసం నిర్దేశించిన అర్హత షరతులపై అసెంబ్లీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. మైనారిటీ కమ్యూనిటీలు, మహిళలు, పేద కుటుంబాలు, ఎస్‌సి, ఎస్‌టి తెగలు, ఎన్‌ఆర్‌ఐ కేరళీయ ఓటర్ల హక్కును సర్ నిరాకరించవచ్చునని తీర్మానంలో పేర్కొంది. కేరళలో త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయని, 2026లో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయని, ఈ సమయంలో సర్ చేపట్టాలనే ఇసి ఎత్తుగడ దురుద్దేశంతో కూడుకున్నదన్న విమర్శ సహేతుకమే! ఇసి నిర్ణయం జాతీయ పౌర రిజిస్టర్ (ఎన్‌ఆర్‌సి)ను అమలు చేయడానికి పరోక్ష మార్గమంటూ తీర్మానం ఆందోళన వ్యక్తం చేయడం సబబైనది. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించనున్న నేపథ్యంలో.. అవి పూర్తయ్యేంత వరకు సర్‌ను వాయిదా వేయాలన్న డిమాండ్ శత శాతం సమర్థనీయం. సర్ రాజ్యాంగ చెల్లుబాటు సుప్రీంకోర్టు పరిశీలనలో ఉన్నప్పటికీ.. ఎన్నికలు సమీపిస్తున్న కేరళ, తమిళనాడు, పశ్చిమబెంగాల్ తదితర రాష్ట్రాల్లో దాన్ని అమలు చేయడంపట్ల ఇసి చూపుతున్న ఆతృత అమాయకపు చర్యగా అనుకోరాదు. పౌరసత్వ సవరణ చట్టాన్ని పునరుద్ధరింపచేసేందుకు వినియోగించే సెక్షన్లను సర్‌లో వినియోగించడం, పౌరసత్వాన్ని మత ఆధారితంగా చేయడానికి ప్రయత్నించడం ప్రజాస్వామ్యం ఎదుర్కొంటున్న పెద్ద సవాలుగా భావించవలసి వుంటుంది. 1987 తర్వాత జన్మించిన వ్యక్తులు వారి తల్లిదండ్రుల్లో ఎవరికైనా పౌరసత్వానికి సంబంధించిన ఆధారాలను సమర్పించాలనే షరతు వయోజన ఓటు హక్కును విస్మరిస్తుంది. 2003 తర్వాత జన్మించిన వ్యక్తులు ఇద్దరు తల్లిదండ్రుల పౌరసత్వ ఆధారాలను సమర్పించాలి. సుప్రీంకోర్టు గట్టిగా ఆదేశించిన తరువాత మాత్రమే ఆధార్ కార్డును ప్రాతిపదికగా అంగీకరించిందంటే ఓటర్లను జాబితాలకు దూరం చేయడానికి ఇసి ఎంతలా యత్నిస్తుందో విదితమవుతోంది. రికార్డులను రూపొందించలేకపోయారనే సాకుతో ఓటర్ల జాబితా నుండి వ్యక్తులను మినహాయించడం రాజ్యాంగం హామీ ఇచ్చిన వయోజన ఓటు హక్కును తిరస్కరించడమే. అక్టోబర్ 7వ తేదీ నుండి జరగనున్న సుప్రీంకోర్టులో తుది వాదనల అనంతరం సర్ చట్టబద్ధత విషయం తేలనుంది. ప్రస్తుతం సాగుతున్న ఎన్నికల కమిషన్ బీహార్ సందర్శన తర్వాత ఏ క్షణంలోనైనా ఎన్నికల షెడ్యూల్ ప్రకటించవచ్చని వార్తలొస్తున్నాయి. ఈ ఉత్కంఠకు ఎలా తెర పడుతుందో మరి!

# భారత ఇంధన ఎగుమతులు పెరుగుదల

**న్యూఢిల్లీ :**

రష్యా రిఫైనరీలపై దాడులు తీవ్రం కావడంతో ప్రపంచ ఇంధన మార్కెట్‌లో తీవ్ర ఇబ్బందులు మొదలయ్యాయి. దీంతో ఆ కొరతను భర్తీ చేయడానికి భారత్ తన ఇంధన ఉత్పత్తుల ఎగుమతులను వేగవంతం చేసింది. ప్రైవేటు రంగంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్, నయారా ఎనర్జీ సంస్థలు బ్రెజిల్, తుర్కియే, యుఎఇ, పలు ఆఫ్రికా దేశాలకు భారీగా ఎగుమతి చేస్తున్నాయి. ఇప్పటి వరకు ఆయా దేశాలు రష్యాలో శుద్ధి చేసిన ఇంధనంపై ఇన్నాళ్లూ ఆధారపడ్డాయని ఎకనామిక్ టైమ్స్ కథనంలో పేర్కొంది. చమురు శుద్ధి సామర్థ్యం దెబ్బతినడంతో రష్యా దేశీయ అవసరాలపైనే ఎక్కువ దృష్టి సారించింది. శీతాకాలం సమీపిస్తుండటంతో.. రష్యాలో చమురు అవసరాలు భారీగా పెరగనున్నాయి. దీంతో సెప్టెంబర్ నెలలో రోజుకు రెండు లక్షల బ్యారెళ్ల ఇంధన ఎగుమతులను తగ్గించిందని క్లెప్లర్ నివేదికలో వెల్లడించింది. రిఫైనరీలు దెబ్బతినడం, పెట్రోల్, డీజిల్ ఎగుమతులపై నిషేధం వంటివి ప్రభావం చూపాయని ఆ సంస్థ నిపుణులు వెల్లడించారు. భారత్ నుంచి బ్రెజిల్‌కు శుద్ధి చేసిన ఇంధన ఎగుమతులు పెరిగి రోజుకు 97 వేల బ్యారెళ్లకు చేరాయి. ఆగస్టులో ఇవి కేవలం 40 వేల బ్యారెళ్లు మాత్రమే ఉన్నాయి. ఇక మన దేశం నుంచి తుర్కియేకు కూడా ఎగుమతులు అంతకు ముందు నెలతో పోలిస్తే 20 వేల బ్యారెళ్ల నుంచి 56 వేల బ్యారెళ్లకు చేరాయి. గతేడాది అసలు మన దేశం నుంచి తుర్కియేకు చమురు ఎగుమతి చేయలేదు. పై రెండు దేశాలకు అధికంగా రిలయన్స్ ఇండస్ట్రీస్ నుంచి ఎగుమతులు అవుతున్నాయి.



## కార్ల అమ్మకాలకు జిఎస్‌టి జోష్

ఇక యుఎఇకి భారత్ నుంచి శుద్ధి చేసిన ఇంధన ఎగుమతి పెరిగింది. ఆగస్టులో 1.4 లక్షల బ్యారెళ్లు కొనుగోలు చేయగా.. సెప్టెంబర్‌లో 2.01 లక్షల బ్యారెళ్లకు చేరడం గమనార్హం. మొత్తంగా భారత్ నుంచి శుద్ధి చేసిన ఇంధన ఎగుమతులు గత నెల ఏకంగా 14 శాతం పెరిగి రోజుకు 1.59 మిలియన్ పీపాలుగా నమోదయ్యాయి.

# కంపెనీ అవసరాలు తీర్చలేని వారు ఇంటికే

## చర్యలు ప్రారంభించిన టిసిఎస్

**న్యూఢిల్లీ :**

ప్రఖ్యాత ఐటి సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) లేఆఫ్‌ల ప్రక్రియను ప్రారంభించింది. ప్రస్తుత ఆటోమేషన్ యుగంలో కంపెనీ అవసరాలను తీర్చలేని ఉద్యోగులను ఇంటికి పంపిస్తోంది. అయితే, దీర్ఘకాలం కంపెనీతో అనుబంధం కలిగిన ఉద్యోగులకు మాత్రం దాదాపు రెండేళ్ల వేతనం పరిహారంగా చెల్లించనుంది. ఈ ఏడాది జులైలో ప్రకటించిన 12 వేల మందికి లేఆఫ్‌ల ప్రకటనలో భాగంగా ఈ ప్రక్రియను చేపట్టింది. క్లయింట్ అవసరాలు తీర్చలేని, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా నైపుణ్యాలు లేని ఉద్యోగులను టిసిఎస్ తొలగిస్తోంది. ఇందులో భాగంగా మూడు నెలల నోటీసు పీరియడ్ ఇస్తోంది. అంటే ఆ మూడు నెలలకు కంపెనీ వేతనంగా చెల్లిస్తుంది. దీనికి అదనంగా ఆరు నెలల నుంచి 2 ఏళ్ల వరకు వేతనాన్ని పరిహార ప్యాకేజీ కింద చెల్లించనుంది. అయితే, ఎవరైతే 8 నెలలకు మించి బెంచ్‌పై ఉంటారో వారికి 'సింప్లర్ ప్యాకేజీ' మాత్రమే చెల్లిస్తారు. అంటే నోటీసు పీరియడ్ వేతనాన్ని మాత్రమే చెల్లిస్తారు.

## గరిష్టంగా రెండేళ్లు

కంపెనీలో 10-15 ఏళ్లుగా ఉద్యోగం చేస్తూ తాజా లేఆఫ్‌లలో ఉద్యోగం కోల్పోయిన వారికి ఏడాదిన్నర వేతనాన్ని పరిహారంగా చెల్లిస్తారు. అదే 15 ఏళ్లు దాటిన వారికి గరిష్టంగా రెండేళ్ల వేతనంగా ఇస్తారు. దీంతోపాటు అదనంగా ఔట్‌ప్లేస్‌మెంట్ సేవలు లభిస్తాయి. అవసరమైన వారికి టిసిఎస్ కేర్స్ ప్రోగ్రామ్ కింద మానసిక ఆరోగ్యానికి సంబంధించిన చికిత్స లేదా థెరపీని అందిస్తారు. దీంతో పాటు రిటైర్మెంట్‌కు దగ్గరపడిన వారికి ముందస్తు ఉద్యోగ విరమణకు టిసిఎస్ అవకాశం కల్పిస్తోంది. వీరికి 6 నెలల నుంచి 2 ఏళ్ల వరకు వేతనాన్ని పరిహార ప్యాకేజీ చెల్లించడంతోపాటు బీమా ప్రయోజనాలను కల్పిస్తారు.




RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్: గోర్ల రమేష్ తెలుగు దినపత్రిక

**బిజినెస్..**

# పాత జిఎస్టి చివరి నెల ఆదాయం 3,653 కోట్లు

**అమరావతి :**

పాత జిఎస్టి ధరల మేరకు సెప్టెంబర్ నెలలో 3,653 కోట్లు వసూలైంది. ఈ ధరల మేరకు ఇదే చివరి నెల కావడం విశేషం. అయితే గత నెలలో చివరి తొమ్మిది రోజులు కొత్త జిఎస్ టి స్లాబులు అమలులోకి వచ్చినప్పటికీ మెజార్టీ రోజులు పాత స్లాబుల్లోనే ఉన్నాయి,. దీంతో ఆ నెలలో వచ్చిన ఆదాయాన్ని అంతా పాత జిఎస్టి కిందకే లెక్క వేసినట్లు అధికారులు చెబుతున్నారు. అక్టోబర్ కు సంబంధించి గణాంకాలు నవంబర్ లో సిద్ధమవుతాయని, వాటి ఆధారంగా కొత్త జిఎస్ టి స్లాబుల వల్ల కలిగే లాభ నష్టాలను అంచనా వేయడం సాధ్యమవుతుందని అంటున్నారు. తాజాగా వాణిజ్య పన్నులశాఖ వెల్లడించిన వివరాల మేరకు సెప్టెంబర్ 3,653 కోట్లు జిఎస్టిగా సమకూరింది. గత ఏడాది సెప్టెంబర్ నెల్లో 3,506 కోట్లు వసూలు కాగా, తాజా ఆదాయం సుమారుగా 650 కోట్లు ఎక్కువగా వచ్చింది. ఈ ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబర్ వరకు మొత్తం పన్నుల వసూళ్లు 26,685 కోట్లుగా తేలింది. ఇందులో జిఎస్టి ద్వారా 17,556 కోట్లు రాగా, రద్దయిన పాత పన్ను చట్టాల ద్వారా 127 కోట్లు, పెట్రోలియం ఉత్పత్తుల ద్వారా వచ్చే వ్యాట్ నుంచి 8,245 కోట్లు, మద్యంపై వ్యాట్ ద్వారా 494 కోట్లు, వృత్తి పన్ను ద్వారా 264 కోట్లు వచ్చినట్లు తేల్చారు. గత ఏడాది సెప్టెంబర్ వరకు పోల్చిచూస్తే పెట్రో ఉత్పత్తుల ద్వారా మాత్రం కేవలం 1.72 శాతమే ఆదాయం పెరగడం గమనార్హం. 2024లో 8,105 కోట్లు రాగా, ఈ ఏడాది 8,245 కోట్లు మాత్రమే పన్ను రూపంలో చేతికందింది.

## రెట్టింపైన వసూళ్లు

జిఎస్టి అమలు ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటివరకు జిఎస్టి వసూళ్లు రెట్టింపయ్యాయి. గతేడాది కన్నా ఈ సెప్టెంబర్ లోనే కొంత వసూళ్లు పెరగడం విశేషం. 2017 సెప్టెంబర్లో 1,802 కోట్లు జిఎస్టి రూపంలో రాగా, 2018లో 2,023 కోట్లు, 2019లో 1,985 కోట్లు చేతికందాయి. ఆ తరువాత క్రమంగా పెరుగుతూ 2023 నాటికి 3,658 కోట్లుగా వసూళ్లు నమోదైంది.

# గచ్చిబౌలి హాకీ స్టేడియంలో ఉరుగ్వే -- ఆస్ట్రియా మధ్య వరల్డ్ కప్ క్వాలిఫైయర్స్ హాకీ మ్యాచ్ ను ప్రారంభించిన మంత్రి సీతక్క




అన్వేషనేత్రం ప్రతినిధి

హైదరాబాద్‌లోని గచ్చిబౌలి హాకీ స్టేడియంలో ఉరుగ్వే మరియు ఆస్ట్రియా జట్ల మధ్య జరిగిన మహిళల హాకీ వరల్డ్ కప్ క్వాలిఫైయర్స్ మ్యాచ్‌ను రాష్ట్ర మంత్రులు సీతక్క మరియు అజారుద్దీన్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీలు తెలంగాణలో నిర్వహించడం రాష్ట్రానికి గర్వకారణమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. మ్యాచ్ ప్రారంభానికి ముందు మంత్రి సీతక్క ఇరు జట్ల క్రీడాకారిణులను వ్యక్తిగతంగా పరిచయం చేసుకొని వారికి ఆల్ ది బెస్ట్ చెప్పారు. క్రీడాస్ఫూర్తితో అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వాలని, ఈ పోటీలు అంతర్జాతీయ స్థాయిలో మహిళల హాకీ అభివృద్ధికి దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. క్రీడల ద్వారా దేశాల మధ్య స్నేహ సంబంధాలు మరింత బలపడతాయని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు ఆధునిక క్రీడా మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. ప్రపంచ స్థాయి క్రీడా పోటీలను తెలంగాణలో నిర్వహించడం ద్వారా రాష్ట్రం అంతర్జాతీయ క్రీడా పటంలో ప్రత్యేక గుర్తింపు పొందుతోందని అన్నారుమహిళా క్రీడాకారిణులకు మరిన్ని అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. క్రీడలు యువతకు ఆరోగ్యం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని అందిస్తాయని ఆమె అన్నారు. తెలంగాణలో క్రీడల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తోందని, భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ పోటీలను రాష్ట్రంలో నిర్వహించేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు. దేశంలోని తొలి క్రీడ యూనివర్సిటీని తెలంగాణలో ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నాూ+ చైర్మన్ శివసేనారెడ్డి, ఎండీ సోనీ బాలాదేవి, తెలంగాణ హాకీ అసోసియేషన్ సెక్రటరీ భీమ్ సింగ్, క్రీడా శాఖ అధికారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. మ్యాచ్‌ను వీక్షించేందుకు పెద్ద సంఖ్యలో క్రీడాభిమానులు హాజరై క్రీడాకారిణులను ఉత్సాహపరిచారు. తెలంగాణలో ఇలాంటి అంతర్జాతీయ క్రీడా పోటీలు నిర్వహించడం రాష్ట్ర క్రీడా రంగ అభివృద్ధికి దోహదపడుతుందని పలువురు అభిప్రాయపడ్డారు.


## చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎంపీ (భువనగిరి)

ఈ రోజు పార్లమెంట్‌లో జరిగిన ప్రశ్నోత్తర సమయంలో, భువనగిరి లోక్‌సభ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు, ఫిషరీస్, పశు సంవర్ధక మరియు డైరీ శాఖ మంత్రిత్వ శాఖకు సంబంధించిన ప్రశ్న సంఖ్య 441ను ప్రస్తావించారు. వివిధ కేంద్ర ప్రాయోజిత పథకాల కింద పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనలు మరియు విడుదల కాని నిధులపై ఆయన దృష్టి సారించారు. మంత్రిత్వ శాఖ వద్ద మొత్తం ?24,850.33 కోట్ల భారీ మొత్తంలో నిధులు ఇంకా విడుదల కాకుండా పెండింగ్‌లో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.




ఈ కారణంగా రాష్ట్రాలలో కీలకమైన పథకాల అమలు ప్రభావితమవుతోందని తెలిపారు. వెంటనే జోక్యం చేసుకుని ఈ నిధులను విడుదల చేయాలని ఆయన కోరారు. ప్రధాన పథకాల వారీగా పెండింగ్‌లో ఉన్న నిధులు క్రింది విధంగా ఉన్నాయి:

ూ జాతీయ పశు వ్యాధి నియంత్రణ కార్యక్రమం (చీూణజూ): ?3,880.40 కోట్లు (100% పెండింగ్) ూ పశు వ్యాధుల నియంత్రణకు రాష్ట్రాలకు సహాయం (ూూజాూణ): ?7,421.23 కోట్లు (కేంద్ర భాగం పెండింగ్) ూ జాతీయ పశు సంవర్ధక మిషన్ (చీూవీ): ?12,304.59 కోట్లు (కేంద్ర భాగం పెండింగ్)



## ఇక ఆన్ లైన్ లో రవాణా సేవలు

.ఆన్ లైన్ లోనే కొత్త వాహనాల రిజిస్ట్రేషన్లు.
ఆర్ సీ మార్పులు, పన్నులు, ఫీజులు డిజిటల్ చెల్లింపు వంటి సౌకర్యాలు.
.ఎన్ వోసీ లేకుండా రిజిస్ట్రేషన్ మార్పుకు అవకాశం.
.నేడు మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ గారి చేతుల మీదుగా 'వాహన్' సేవలు ప్రారంభం.
మీ.
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు.
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్

# తెలంగాణలో ఖాళీ పోస్టుల భర్తీపై కీలక ప్రకటన

మార్చి 24, 2026 అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న డాక్టర్లు, నర్సింగ్ ఆఫీసర్లు సహా అన్ని పోస్టులను యుద్ధ ప్రాతిపదికన భర్తీ చేస్తున్నట్లు వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహం తెలిపారు. రాష్ట్రంలో వైద్య సేవలను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం చర్యలు వేగవంతం చేస్తోందన్నారు. గత రెండు సంవత్సరాల్లో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 10,000 పోస్టులు ఇప్పటికే భర్తీ చేసినట్లు మంత్రి వెల్లడించారు. ప్రస్తుతం మరో 7,000 పోస్టుల నియామక ప్రక్రియ చివరి దశలో కొనసాగుతోందని పేర్కొన్నారు. అలాగే రెగ్యులర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ 607 పోస్టులను ఏప్రిల్ నెలలో భర్తీ చేయనున్నట్లు చెప్పారు. ఇక 1,616 స్పెషలిస్ట్ డాక్టర్ల నియామకం వచ్చే నెలలో పూర్తవుతుందని మంత్రి స్పష్టం చేశారు. ఈ నియామకాలతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు మరింత మెరుగుపడతాయని తెలిపారు.






















# అభివృద్ధి దిశగా మరో కీలక ముందడుగు



అన్వేషనేత్రం ప్రతినిధి

పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి దిశగా మరో కీలక ముందడుగు పడింది. గౌరవ పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి మామిడాల యశస్విని రెడ్డి గారి నేతృత్వంలో గౌరవ వ్యవసాయ శాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారిని కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గ పరిధిలో ఉన్న మూడు వ్యవసాయ మార్కెట్ కమిటీల అభివృద్ధి కోసం తగిన నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే గారు మంత్రి గారిని కోరారు. వారి వినతిపై తక్షణమే స్పందించిన మంత్రివర్యులు మూడు కమిటీల అభివృద్ధికి అవసరమైన నిధులను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి గారు, కొడకండ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల అందాలు శ్రీరామ్ గారు, పాలకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ లకావత్ మంజుల భాస్కర్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే గారికి మరియు మంత్రి గారికి చైర్మన్‌లు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# పిల్లల ఎదుగుదలే శ్వాసగా బతికే ప్రత్యక్ష దైవాలు తల్లిదండ్రులు.

అన్వేషనేత్రం ప్రతినిధి

చిన్నారులుగా ఉన్నప్పుడు అడుగు తడబడితే చేయి అందించి, తమ కడుపు కట్టుకుని ఆకలి తీర్చి, పిల్లల ఎదుగుదలే శ్వాసగా బతికే ప్రత్యక్ష దైవాలు తల్లిదండ్రులు. మానవీయ విలువలు మృగ్యమవుతున్న నేటి కాలంలో కన్నవారిని కళ్లల్లో పెట్టుకుని చూసుకోవాల్సిన బాధ్యతను గుర్తుచేస్తూ తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అభినందనీయం. దురదృష్టవశాత్తు ఆప్యాయతను పంచాల్సిన చేతులే ఈరోజు కన్నవారిని రోడ్డు పాలు చేస్తున్న సంఘటనలు చూస్తుంటే గుండె తరుక్కుపోతోంది. ఈ సామాజిక వేదనను రూపుమాపేందుకు తెలంగాణ ప్రభుత్వం చారిత్రక తల్లిదండ్రుల మద్దతు బిల్లును కేబినెట్‌లో ఆమోదించడం ఒక విప్లవాత్మక మార్పు. వృద్ధ తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఉద్యోగుల జీతంలో కొంత భాగాన్ని నేరుగా తల్లిదండ్రులకు చెందేలా చట్టం తీసుకురావాలని నిర్ణయించడం గొప్ప పరిణామం. ఇది బాధ్యతను విస్మరిస్తున్న బిడ్డలకు వారి కర్తవ్యాన్ని గుర్తుచేసే ఒక








హెచ్చరిక. అమ్మనాన్నల ఆత్మగౌరవాన్ని కాపాడే ఒక భరోసా. ఈ బిల్లు మన దేశానికి స్ఫూర్తిదాయకం. యావత్ ప్రపంచానికి ఒక దిక్సూచి. కన్నవారే ప్రత్యక్ష దైవాలనే సత్యాన్ని విస్మరిస్తున్న నేటి తరానికి ఈ నిర్ణయం ఒక గొప్ప పాఠం. వృద్ధాప్యంలో వారు కోరుకునేది విలాసాలు కాదు, కేవలం తమ బిడ్డల ప్రేమని, తోడుని మాత్రమే. ఆ తోడుని చట్టబద్ధం చేస్తూ, వారి కళ్లలో ఆనందాన్ని నింపేలా ఈ సాహసోపేతమైన, మానవీయ నిర్ణయం తీసుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. తల్లిదండ్రులను గౌరవిద్దాం.. వారి ఆశీస్సులే శ్రీరామరక్ష!

వి సి సజ్జనార్
హైదరాబాద్ సి పి

# పెద్దపల్లి పర్యాటక అభివృద్ధికి నిధులు కేటాయించాలి -- పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ




అన్వేషనేత్రం ప్రతినిధి

పెద్దపల్లి ప్రాంతంలో పర్యాటక మరియు సాంస్కృతిక అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ పేర్కొన్నారు. ధర్మపురిలోని కోటిలింగాల దేవాలయం దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రమని, దేశం నలుమూలల నుంచి భక్తులు ఇక్కడికి తరలివస్తున్నారని ఆయన తెలిపారు. అదేవిధంగా రామగిరి కోట వంటి చారిత్రక ప్రదేశాలు, బౌద్ధ స్థలాలు పెద్దపల్లి ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపునిస్తాయని చెప్పారు. ఈ ప్రాంతాల్లో పర్యాటక అభివృద్ధి కోసం అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తే, పెద్ద ఎత్తున భక్తులు మరియు పర్యాటకులు ఆకర్షితులవుతారని వివరించారు. పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, ప్రాంత ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని ఆయన పేర్కొన్నారు. అయినప్పటికీ ఈ ముఖ్యమైన రంగానికి సరైన నిధులు కేటాయించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. పెద్దపల్లి ప్రాంత పర్యాటక మరియు సాంస్కృతిక అభివృద్ధికి తక్షణమే నిధులు కేటాయించి, అవసరమైన ప్రాజెక్టులను అమలు చేయాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# "జై బాలు నాయక్ - జై కాంగ్రెస్"





?? ప్రజా ప్రభుత్వం రెండు సంవత్సరాలలో ముఖ్య మంత్రి సహాయనిధి కింద మంజూరు అయిన 3526 చెక్కులను గాను దాదాపు 16కోట్ల రూపాయలు లబ్ధిదారులకు పంపిణి చేయడం జరిగింది...

??అలాగే 293మందికి ూజ ద్వారా సుమారుగా 9కోట్ల రూపాయలతో మెరుగైన వైద్యం అందించడం జరిగింది...

నేనావత్ దేవరన్(అభిలాష్)నాయక్
కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు




'రైతు'లకు 'భరోసా'గా పెట్టుబడి సాయం విడుదల
తొలివిడత 70 లక్షల రైతుల ఖాతాలకు పెట్టుబడి సాయం.
ఎకరం వరకు ఉన్న రైతులకు రూ.3,600 కోట్లు విడుదల.
ఎకరానికి రూ.6 వేల చొప్పున రైతుల ఖాతాల్లో జమ.
మరో 2 విడతల్లో రూ.2,700 కోట్ల చొప్పున భరోసా నిధులు.




# పాలకుర్తి సంక్షేమాభివృద్ధే ధ్యేయంగా నేతలకు వినతులు...

ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు ఇవాళ హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో పాటు మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు గారు మరియు అడ్లూరి లక్ష్మణ్ రావు గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గ అభివృద్ధికి నిధులతో పాటు వ్యవసాయ మార్కెట్లలో మౌలిక వసతుల కల్పనకు సహకరించాలని కోరారు. గిరిజనుల కార్యక్రమాల కోసం భవనాలు నిర్మించాలని కోరారు.



# ఎల్‌బీ నగర్ -హయత్‌నగర్ మధ్య డుబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్




రెండు తెలుగు రాష్ట్రాలకు కీలకమైన రోడ్డు మార్గంలో డబుల్ డెక్కర్ కారిడార్ ఎల్బీనగర్ నుండి హయత్ నగర్ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యల నుంచి ప్రజలకు విముక్తిరూ. 941 కోట్లతో డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంఈ కారిడార్ తో 60 నుండి 70కాలనీల్లో నివసిస్తున్న 12లక్షల మంది ప్రజలకు తొలగనున్న ఇక్కట్లు మన్ననూర్ నుంచి శ్రీశైలం వరకు రూ.7,600 కోట్లతో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం..శాసన సభ ప్రశ్నోత్తరాల్లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు.

# జిల్లా మహిళ ఐఎన్టియుసి సంయుక్త కార్యదర్శిగా భరిగెల అనుష ముదిరాజ్ నియామకం



**అన్వేషనేత్రం,నార్కెట్‌పల్లి మార్చి 24:**

నార్కెట్‌పల్లి మండలం షాపల్లి గ్రామానికి చెందిన భరిగెల అనుష ముదిరాజ్ ను జిల్లా మహిళ ఐఎన్టియుసి సంయుక్త కార్యదర్శిగా నియమిస్తూ మహిళా ఐఎన్టియుసి జిల్లా ఇన్చార్జి,జిల్లా ఉపాధ్యక్షురాలు గోలి శ్రావణి రెడ్డి,జిల్లా అధ్యక్షులు అంబటి సోమన్న చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాయొక్క నియామకానికి సహకరించిన ఐఎన్టియుసి జాతీయ అధ్యక్షులు డా,,జి. సంజీవరెడ్డి,జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి,నరిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం,ఐఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్, జిల్లా అధ్యక్షులు అంబటి సోమన్నకు కృతజ్ఞతలు తెలిపారు.జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి,ఐఎన్టియుసి అభివృద్ధికి పాటు పడుతానని అన్నారు.

# శాసనసభ లోబిజేఎల్పి నేత మహేశ్వర్ రెడ్డి కి మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్




తెలంగాణ రాష్ట్రానికి బీజేపీ 12 సంవత్సరాల్లో ఏం ఇచ్చిందో చెప్పాలి మేము చర్చ చేయడానికి సిద్ధంగా ఉన్నాం..బడ్జెట్ లో తెలంగాణ కు నిధులు కేటాయించలేదని శాసన సభ లో తీర్మానం చేసమనే మాట గుర్తు చేస్తున్న..మీరు ప్రధాన మంత్రి దగ్గరకు వెళ్లి తెలంగాణకు కావాల్సిన అంశాలను ఎప్పుడైనా అడిగారా..?మా తెలంగాణ కు ఇవి కావాలని శాసన సభ వేదికగా కోరండి..కేంద్రం నుండి రెడీ రాష్ట్రానికి కేంద్రీయ విద్యాలయాలు రాలేదు , నవోదయ విద్య సంస్థలు రాలేదు ..కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన అనేక ప్రత్యేకమైన నిధులు రాలేదు..పక్కన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకుపోతుంటి మనకు రావాల్సిన నిధులు ఎందుకు అడగలేదుబిజెపి నేతలు మేము చదివినట్టు మంత్రాలు చదవగలరా..? బిజెపి లో ఉంటేనే హిందువులా..?బిజెపి నేతలు తెలంగాణ కు నిధులు తెచ్చి మాట్లాడాలి లేదా దుకాణానికి తాళం వేసుకోవాలి సమస్యలపై స్పీకర్ గారికి వచ్చి రిప్రజంటేషన్ ఇవ్వవచ్చు..కానీ నిన్న అసెంబ్లీ ముందు లొల్లి చేస్తున్నారు ఎంత మంది సభ్యులు ఉన్నారని చూడకుండా మాట్లాడడానికి అవకాశం ఇస్తుంటే నియంతృత్వం అని విమర్శిస్తున్నారు బిజెపి నేతలు తెలంగాణ ఏం తెస్తారో చెప్పిన తరువాత మాట్లాడాలి..




# హైదరాబాద్‌లో రాష్ట్ర మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం

## అర్హులైన జర్నలిస్టులకు కార్డుల మంజూరు -- ఏప్రిల్ మొదటివారంలో తిరిగి సమావేశం కానున్న కమిటీ.

**హైదరాబాద్, మార్చి 24:అన్వేషనేత్రం ప్రతినిధి**

హైదరాబాద్‌లోని ఎఫ్‌డీసీ బోర్డు రూమ్‌లో ఈ రోజు రాష్ట్ర మీడియా అక్రిడిటేషన్ కమిటీ (ఎస్ఎంఏసీ -- స్టేట్ మీడియా అక్రిడిటేషన్ కమిటీ) సమావేశం జరిగింది. ప్రెస్ అకాడమీ,







ఎస్ఎంఏసీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి, సమాచార--పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్, ఎస్ఎంఏసీ కో-చైర్‌పర్సన్ సీహెచ్ ప్రియాంకతో కలిసి అక్రిడిటేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. అక్రిడిటేషన్ కోసం జర్నలిస్టులు సమర్పించిన దరఖాస్తులను కమిటీ సభ్యులు సమగ్రంగా పరిశీలించారు.జర్నలిస్టుల నుంచి అందిన ప్రతి దరఖాస్తును కమిటీ సభ్యులు క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులను మంజూరు చేశారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం అర్హులైన వారికి అక్రిడిటేషన్ కార్డులు జారీ చేస్తామని, అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు కార్డు మంజూరులో ఎలాంటి లోపం ఉండదని స్పష్టం చేశారు.అక్రిడిటేషన్ కమిటీ సమావేశాన్ని వచ్చే నెల మొదటివారంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇంకా దరఖాస్తు చేసుకోని అర్హులైన జర్నలిస్టులు ఆన్‌లైన్ ద్వారా తమ దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. జిల్లాల వారీగా కలెక్టర్లు పంపే 'జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ (డీఎంఏసీ)' ప్రతిపాదనలను కూడా పరిశీలించి ఆమోదం తెలుపుతుందని వెల్లడించారు. ఈ మేరకు జిల్లా స్థాయిలో అక్రిడిటేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్లను కోరారు.సమాచార--పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ కిషోర్ బాబు, అదనపు డైరెక్టర్ డి.ఎస్. జగన్ పాటు ఇతర కమిటీ సభ్యులు సమావేశంలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా ప్రతి కుటుంబానికి 5 లక్షలు చరితాత్మకం


**అన్వేషనేత్రం ప్రతినిధి**



యువజన కాంగ్రెస్ కొండా యువసేన రాష్టనాయకులు సిలివేరు అనిల్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2026-2027 హర్షిక బడ్జెట్ లో ప్రజలకు పలు నూతన పథకాలలో ఆకర్షవంతమైనటువంటి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ఉచిత పథకం తీసుకురావడం ఈ పథకానికి 2026-2027 బడ్జెట్ ప్రతిపాదనలో 4 వేలు కోట్లు కేటాయిస్తూ ఈ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో సుమారు 1 కోటి 15 లక్షల కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడం ఒక చారిత్రాత్మక నిర్ణయం ఈ నూతన పథకం, సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధి ద్వేయంగా రాష్ట్ర ప్రభుత్వం పేద, ధనిక, మధ్య తరగతి అనే తేడా లేకుండా ప్రతి కుటుంబానికి 5 లక్షల జీవిత ఉచిత బీమాను కుటుంబంలో సంపాదించే కుటుంబ పెద్ద దురదృష్టవశాత్తు మరణిస్తే కుటుంబం రోడ్డున పడకుండా ఆర్థిక విపత్తులో చిక్కకుండా ఆ కష్ట పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆ కుటుంబానికి అండగా ఇందిరమ్మ కుటుంబ జీవిత ఉచిత బీమా నూతన పథకం ద్వారా 5 లక్షల రూపాయలు తో ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పిస్తూ రాష్ట్రంలో లక్షలాది కుటుంబాలకు భరోసాగా రాష్ట్రంలో 1 కోటి 15 లక్షలు కుటుంబాలకు వర్తించే ఈ నూతన పథకాన్ని తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2 నా ఇందిరమ్మ కుటుంబ జీవిత ఉచిత నూతన బీమా పథకాన్ని ప్రారంభించడం చారిత్రాత్మక నిర్ణయం, ఈ నూతన పథకాన్ని రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి, గ్రామం, పట్టణాలలో ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ కుటుంబం జీవిత ఉచిత బీమా పథకం పూర్తిస్థాయిలో అందునట్లుగా చరిత్రలో నిలిచిపోయేటట్లుగా ఈ పథకానికి విధి విధానాలను రూపకల్పన చేస్తూ దేశంలోనే చారిత్రాత్మక పథకంగా నిలిచిపోయేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత ఉచిత బీమా నూతన పథకం ఎంతో హర్షనీయం అని ఈ సందర్భంగ సిలివేరు అనిల్ పేర్కొన్నారు..!!



ఈరోజు మా బాల్యమిత్రుడు మాచర్ల యాకయ్య గారిని కలిసి వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్న వారి మిత్రుడు పెదగాని సోమన్న అంతే కాకుండా అన్ని కులాల అన్ని మతాల వారిని ఆదరించే మనసున్న ప్రజా నాయకుడు పేదగాని సోమన్న




కొండా దంపతుల నాయకత్వం వర్ధిల్లాలి
కొండా పేద ప్రజల అండ లి
కొండా తనను నమ్ముకున్న కార్యకర్తలకు కొండంత అండ
కొండా మా అండ
జై! కొండా
జై! కాంగ్రెస్
దొంతుల రాజేష్ నేత
+ఔవీజ 23 వ డివిజన్ ఖూ కాంటెస్టింగ్ కార్పొరేటర్‌లి
వరంగల్ జిల్లా యువజన కాంగ్రెస్
లిసోషల్ మీడియా కోఆర్డినేటర్



RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

# ఆట



## సీఎస్‌కేకు భారీ ఎదురుదెబ్బ

### ఆస్ట్రేలియా పేసర్ ఎల్లిస్ జట్టుకు దూరం

ఈ మార్చి 28న ఐపీఎల్ 2026 ప్రారంభంకానుంది. అయితే ఐపీఎల్ 19వ సీజన్‌కు ముందు సీఎస్‌కేకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. స్టార్ బౌలర్ మొత్తం సీజన్‌కు దూరమయ్యాడు. ఐపీఎల్ 2026లో, రుతురాజ్ గైక్వాడ్ సారథ్యంలోని చెన్నై సూపర్ కింగ్స్ తమ ఆరో టైటిల్‌ను గెలవాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే, ఈ లక్ష్యం సీఎస్ కేకు మరింత కష్టతరం కావచ్చు. చెన్నై ఫాస్ట్ బౌలర్ నాథన్ ఎల్లిస్ గాయం కారణంగా ఈ సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. ఎల్లిస్ లేకపోవడం చెన్నై సూపర్ కింగ్స్‌కు పెద్ద దెబ్బ. చెన్నై తరపున చివరి ఓవర్లలో ఎల్లిస్ బాగా బౌలింగ్ చేస్తాడు. డెత్ ఓవర్లలో బౌలింగ్ చేసిన అనుభవం కూడా ఉంది. గతంలో పంజాబ్ కింగ్స్ తరపున ఆడాడు. ఐపీఎల్ 2025 వేలంలో సీఎస్‌కే అతన్ని కొనుగోలు చేసింది. ఈ ఆస్ట్రేలియన్ బౌలర్ ఈ సీజన్‌లో మిగిలిన మ్యాచ్‌లలో ఆడటం లేదు. అతని స్థానంలో సీఎస్‌కే ఇంకా ఎవరినీ ప్రకటించలేదు. ఇక ఐపీఎల్ 2026కు ముందు సీఎస్‌కే మతిషా పతిరానాను విడుదల చేసింది. ఆ తర్వాత వేలంలో ఎల్లిస్‌ను తమ జట్టులోకి తీసుకున్నారు. సీఎస్‌కే ఫాస్ట్ బౌలింగ్‌కు నాయకత్వం వహించాల్సి ఉన్న ఎల్లిస్, గాయం కారణంగా టోర్నమెంట్ మొత్తానికి దూరమయ్యాడు. 2025లో సీఎస్కే అతడిని రూ.2 కోట్లకు కొనుగోలు చేసింది. అతను గతంలో 2021 నుండి 2025 వరకు పంజాబ్ తరపున ఆడాడు. తన ఐపీఎల్ కెరీర్‌లో 17 మ్యాచ్‌లు ఆడి, 19 వికెట్లు పడగొట్టాడు. ఎల్లిస్ కండరాల గాయంతో బాధపడుతున్నట్లు సమాచారం. కాగా చెన్నై ఫాస్ట్ బౌలింగ్ దళాన్ని పరిశీలిస్తే, వారి విదేశీ బౌలర్లలో మాట్ హెన్రీ, జాక్ ఫౌల్క్స్ ఉన్నారు. ఇంగ్లాండ్ ఆల్-రౌండర్ జేమీ ఓవర్టన్ కూడా చెన్నై జట్టులో భాగమే. భారత పేసర్లలో ఖలీల్ అహ్మద్, అన్షుల్ కంబోజ్, ముఖేష్ చౌదరి, గుర్జప్నీత్ సింగ్ ఉన్నారు. వారి ఫాస్ట్ బౌలింగ్ దళం బలంగా కనిపిస్తున్నప్పటికీ, ఎల్లిస్ నిష్క్రమణ ఒక పెద్ద దెబ్బ.



## న్యూజిలాండ్‌ను చిత్తు చేసిన సౌతాఫ్రికా..

వెల్లింగ్టన్ వేదికగా జరిగిన నాలుగో టీ20 మ్యాచ్‌లో సౌతాఫ్రికా జట్టు 19 పరుగుల తేడాతో న్యూజిలాండ్‌పై ఘనవిజయం సాధించింది. ఈ గెలుపుతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను 2-2తో సమం చేసింది. మొదట బ్యాటింగ్ చేసిన సౌతాఆఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 164 పరుగులు చేయగా, లక్ష్య ఛేదనలో న్యూజిలాండ్ 18.5 ఓవర్లలో 145 పరుగులకే కుప్పకూలింది. సౌతాఫ్రికా బ్యాటర్ కానర్ ఎస్టర్‌హ్యూజెన్ 36 బంతుల్లో 57 పరుగులతో మెరుపు హాఫ్ సెంచరీ చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. కివీస్ ఓపెనర్ టిమ్ రాబిన్సన్ 32 పరుగులతో శుభారంభం ఇచ్చినప్పటికీ, మిడిల్ ఆర్డర్ విఫలం కావడంతో ఆతిథ్య జట్టుకు ఓటమి తప్పలేదు. ఈ విజయంతో సౌతాఫ్రికా ఆటగాళ్లలో కొత్త ఉత్సాహం నెలకొంది.






## యశ్ దయాల్‌పై ఆర్‌సీబీ వేటు..?

**ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభానికి ముందు డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) సంచలన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మైనర్ బాలికపై అత్యాచార ఆరోపణలు ఎదుర్కొంటున్న తమ లెఫ్టార్మ్ పేసర్ యశ్ దయాల్‌పై వేటు వేసినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఈ వ్యవహారంపై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.**

కానీ అతన్ని జట్టుకు దూరంగా ఉంచారనే విషయం మాత్రం స్పష్టమవుతోంది. అప్‌కమింగ్ ఐపీఎల్ 2026 సీజన్‌కు ఇంకా వారం రోజుల సమయం మాత్రమే ఉండగా.. యశ్ దయాల్ ఇంకా ఆర్‌సీబీ ప్రాక్టీస్ క్యాంప్‌లో పాల్గొనలేదు. టీమ్ బస్సుపై కూడా యశ్ దయాల్ మినహా జట్టులోని ఆటగాళ్లందరి ఫొటోలు ఉండటం ఈ వార్తలకు బలం చేకూరుస్తోంది. పెళ్లి చేసుకుంటానని నమ్మించి తనపై ఐదేళ్లుగా అత్యాచారం చేస్తున్నాడని ఓ యువతి యశ్ దయాల్‌పై పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ కేసు విషయం వెలుగులోకి వచ్చిన కొద్ది రోజులకే మరో అమ్మాయి కూడా తనను అత్యాచారం చేశాడని పోలీసులను ఆశ్రయించింది. ఆమె వయసు 17 ఏళ్లే కావడంతో పోలీసులు పోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. ఈ రెండు కేసుల నేపథ్యంలోనే యశ్ దయాల్‌పై ఆర్‌సీబీ వేటు వేసినట్లు అర్థమవుతుంది. అతని స్థానంలో ఉమేశ్ యాదవ్‌ను తీసుకోవాలని టీమ్‌మేనేజ్‌మెంట్ ఆలోచిస్తున్నట్లు జాతీయ మీడియా పేర్కొంది. అయితే అతనికి కొన్ని ఫిట్‌నెస్ సమస్యలు ఉన్నాయని, దాంతోనే యశ్ దయాల్‌కు ప్రత్యామ్నాయ ప్లేయర్ ఎవరా? అనేది ఆర్‌సీబీ తేల్చుకోలేకపోతుందంట.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

# సినిమా

CINEMA



## శంబాల దర్శకుడితో సందీప్ కిషన్ మూవీ

యువ కథానాయకుడు సందీప్ కిషన్ తన కెరీర్‌లో మరో మైలురాయి లాంటి ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుట్టారు. ఇటీవలే 'శంబాల' చిత్రంతో సూపర్ హిట్ అందుకుని ఇండస్ట్రీ దృష్టిని ఆకర్షించిన దర్శకుడు యుగంధర్ ముని ఇప్పుడు అదే స్థాయి భారీ కాన్సెప్ట్‌తో సందీప్ కిషన్‌ను వెండితెరపై ఆవిష్కరించబోతున్నారు. షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నంబర్ 3గా రూపొందుతున్న ఈ చిత్రం ఒక హై-వోల్టేజ్ ఫాంటసీ అడ్వెంచర్‌గా ప్రేక్షకులను అలరించనుంది. కొన్ని యుద్ధాలు ముగియవు.. కొంతమంది రాజులు మరణించరు అనే పవర్‌ఫుల్ మరియు ఇంట్రెస్టింగ్ ట్యాగ్‌లైన్‌తో విడుదలైన అనౌన్స్‌మెంట్ పోస్టర్ చూస్తుంటే, ఇది ఒక గొప్ప చారిత్రక లేదా పురాణ సంబంధిత నేపథ్యం ఉన్న ఎపిక్ సాగా అని స్పష్టమవుతోంది. రాజశేఖర్ అన్నభిమోజు మరియు మహిధర్ రెడ్డి సంయుక్తంగా అత్యున్నత నిర్మాణ విలువలతో, భారీ బ్జడెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సందీప్ కిషన్ కెరీర్‌లో 33వ చిత్రంగా రాబోతున్న ఈ ప్రాజెక్ట్, ఆయన మునుపటి సినిమాల కంటే భిన్నమైన మేకోవర్‌లో ఉండబోతోందని సమాచారం. విజువల్ వండర్‌గా తీర్చిదిద్దనున్న ఈ చిత్రాన్ని తెలుగుతో పాటు హిందీ, తమిళ భాషల్లో ఏకకాలంలో విడుదల చేసేందుకు చిత్ర బృందం సన్నద్ధమవుతోంది. వైవిధ్యమైన కథలను ఎంచుకోవడంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సందీప్ కిషన్, ఈ ఎపిక్ సాగాతో పాన్ ఇండియా స్థాయిలో తన మార్కెట్‌ను విస్తరించుకోనున్నారు.




## పెళ్లిపీటలు ఎక్కిన పునర్నవి

తెలుగు సినీ ప్రేక్షకులకు సుపరిచితమైన నటి పునర్నవి భూపాలం తాజాగా వివాహ బంధంలోకి అడుగుపెట్టింది. 'ఉయ్యాల జంపాల' సినిమాతో తెలుగు తెరపై అడుగుపెట్టిన ఈ భామ, తన అమాయకత్వం, సహజమైన నటనతో మొదటి చిత్రంతోనే మంచి గుర్తింపు సంపాదించింది. పల్లెటూరి అమ్మాయిగా కనిపించిన ఆమె పాత్ర ప్రేక్షకులను ఆకట్టుకుని, ఆమెను ఇండస్ట్రీకి పరిచయం చేసింది. ఆ తర్వాత పలు తెలుగు చిత్రాల్లో నటించినప్పటికీ, ఆశించిన స్థాయిలో అవకాశాలు రాకపోవడంతో కొంతకాలం సినిమాలకు దూరమైంది. ఈ సమయంలోనే బుల్లితెరపై 'బిగ్ బాస్ తెలుగు'లో పాల్గొని మరోసారి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. ఈ కార్యక్రమం ద్వారా ఆమెకు మంచి గుర్తింపు లభించడంతో పాటు అభిమాన వర్గం కూడా పెరిగింది. నిజానికి సినిమాల కంటే ఈ కార్యక్రమం ద్వారానే ఆమెకు ఎక్కువ ప్రాచుర్యం లభించింది. అయితే, వచ్చిన అవకాశాలను పక్కనపెట్టి విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు నిర్ణయించుకుంది పునర్నవి. లండన్‌లో చదువులు కొనసాగిస్తూ, పూర్తిగా తన విద్యపై దృష్టి పెట్టింది. అయినప్పటికీ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండి అభిమానులతో తన అనుభవాలను పంచుకుంటూ ఉండేది.



## ఎఎ23పై భారీ అంచాలు

**ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ లీడ్ రోల్‌లో, కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందనున్న భారీ ప్రాజెక్ట్ 'ఎఎ23'పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. అధికారిక ప్రకటన వచ్చినప్పటి నుంచే ఈ సినిమా ఇండియన్ సినీవర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ ప్రాజెక్ట్‌కు మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించనుండగా, సంక్రాంతి సందర్భంగా విడుదల చేసిన స్పెషల్ వీడియోతో సినిమాపై హైప్ మరింత పెరిగింది. భారీ బ్జడెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రాన్ని మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్నారు.**

బన్నీ వాస్‌తో పాటు నట్టి, శాండీ, స్వాతి సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఇక ఈ సినిమా క్యాస్టింగ్ విషయంలో ప్రస్తుతం పలు ఆసక్తికర వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే బాలీవుడ్ హీరోయిన్ శ్రద్ధా కపూర్ పేరు ఫైనల్ అయిందని ప్రచారం జరుగుతుండగా, తాజాగా మరో స్టార్ హీరోయిన్ పేరు తెరపైకి వచ్చింది. బాలీవుడ్ నటి అనుష్క శర్మ కూడా ఈ ప్రాజెక్ట్‌లో కీలక పాత్రలో కనిపించే అవకాశాలు ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది. అయితే ఈ విషయంపై చిత్రబృందం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. దీంతో ఈ వార్తలు పుకార్లుగానే ఉన్నప్పటికీ, అభిమానుల్లో మాత్రం ఆసక్తి పెరుగుతోంది.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434